**నమ్మకం**

నమ్మి మోసపోవటం
మీ అమాయకత్వం కాదు
నమ్మిన వాళ్ళని మోసం చెయ్యటం
వాడి దిగజారుడుతనం
వాడెన్ని మెట్లు దిగితే
మీరంత ఎత్తు ఎదిగినట్టే



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY — తెలుగు దిన పత్రిక...

బుధవారం, 10 డిసెంబర్ 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 34


## ప్రభుత్వంతో కార్పొరేట్ సంస్థల భారీ ఒప్పందాలు

- రెండో రోజు రూ.1.04 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్ ఒప్పందం
- ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల టెక్నాలజీ ఒప్పందం
- రూ.9 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందం
- మూడు దశల్లో ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా రూ.2,500 కోట్ల పెట్టుబడులు
- 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వైలోన్ నెక్సస్ ఒప్పందం
- హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌కు ఏజీపీ గ్రూప్ ఒప్పందం
- రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఏఐ-రెడీ డేటా పార్క్



**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమావేశాలు నిర్వహిస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. రెండోరోజు ఇప్పటివరకూ రూ.1.04 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్? స్వామి సమావేశం అయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి చూపిస్తుంది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి.భారత్ బయోటెక్ రూ.1000 కోట్ల పెట్టుబడి : రాష్ట్రంలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకు వచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్(సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో దీని ద్వారా 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.ఇప్పటివరకూ రూ.1.04 లక్షల ఒప్పందాలు : తెలంగాణ రైజింగ్‌గ్లోబల్ సమిట్‌లో రెండోరోజు ఇప్పటివరకు రూ.1.04 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇలా పలు ఒప్పందాలు జరుగుతున్నాయి. తెలంగాణలో డెయిరీ విస్తరణ కోసం గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్‌ఒ ప్పందం కుదుర్చుకుంది. ఫుడ్? అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో ఒక ఒప్పందం జరిగింది. రెండు దశల్లో రూ.2 వేల కోట్ల పెట్టుబడులను ఫెర్టిస్ ఇండియా పెట్టనుంది.ఫుడ్ అండ్‌బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్-డ్రైడ్ కాఫీ ప్లాంట్ నిర్మాణానికి వింటేజ్? కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్?రెడ్డిని అరబిందో, భారత్ బయోటెక్ ప్రతినిధులు కలిశారు. అలాగే హెటెరో, ఎంఎస్ఎన్ ఫార్మా ప్రతినిధులు కలిశారు. ఈ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాయి.


## నకిలీ పత్రాల ద్వారా ఓటు హక్కు

- సోనియా గాంధీకి రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు




**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియా గాంధీకి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది. సోనియా గాంధీ నకిలీ పత్రాల ద్వారా ఓటు హక్కు పొందారని ఢిల్లీకి చెందిన న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌ను విచారించిన కోర్టు సోనియా గాంధీకి నోటీసులు జారీ చేసి సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ కేసులో సోనియా గాంధీతో పాటు ఢిల్లీ పోలీసులకు కూడా న్యాయస్థానం సమన్లు జారీ చేసిందిసోనియా గాంధీ పేరును 1980 ఓటర్ల జాబితాలో చేర్చారు. అయితే సోనియా గాంధీ 1983లో భారత పౌరసత్వం తీసుకున్నారు. అంటే సోనియా గాంధీ భారత పౌరసత్వం తీసుకోక ముందే నకిలీ పత్రాలు సమర్పించి ఓటు హక్కు పొందారనేది ఆమెపై ఆరోపణ. ఢిల్లీ న్యాయవాది వికాస్ త్రిపాఠి సోనియాపై పిటిషన్ వేశారు. అయితే సరైన ఆధారాలు లేవనే కారణంతో ఈ కేసును ఈ ఏడాది సెప్టెంబర్‌లో అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కొట్టేశారు మెజిస్టీరియల్ కోర్టు ఆదేశాన్ని వికాస్ త్రిపాఠి రౌస్ అవెన్యూ కోర్టులో సవాలు చేశారు రివిజన్ పిటిషన్ వేశారు. ఈ రివిజన్ పిటిషన్‌ను తాజాగా విచారించిన రౌస్ అవెన్యూ కోర్టుల ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే సోనియా గాంధీ, ఢిల్లీ పోలీసులకు నోటిసులు జారీ చేశారు. వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 6, 2026కు వాయిదా వేశారు.

## నిబంధనలు జనజీవితాలకు భారంగా కాకూడదు



**న్యూ ఢిల్లీ :**కేంద్ర మంత్రులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక సందేశమిచ్చారు. చట్టాలు, నియమ నిబంధనలు అనేవి జన జీవితాలను సులభతరం చేసేలా ఉండేలా తప్ప, వారిపై భారంగా మారకూడదని మంత్రులకు ప్రధాని హితవు పలికారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నూతన మార్గదర్శకాల కారణంగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ప్రధాని మోదీ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.బుధవారం దిల్లీలో జరిగిన అధికార ఎన్‌డీఏ కూటమి ఎంపీల సమావేశంలో ప్రధానమంత్రి మోదీ ఈమేరకు సందేశాన్ని ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలని ఎంపీలు, మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదని ప్రధాని తేల్చి చెప్పారని రిజిజు పేర్కొన్నారు. అనవసరంగా సాధారణ పౌరులకు ఇబ్బందిని, అసౌకర్యాన్ని కలిగించే చట్టాలు కానీ, నియమ నిబంధనలు కానీ లేకుండా చూడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. ప్రభుత్వ రూల్స్ వల్ల ప్రజలకు సౌకర్యం కలగాలనే అభిప్రాయాన్ని నరేంద్రమోదీ వ్యక్తం చేశారన్నారు.షోకాజ్ నోటీసులకు బదులిస్తూ ఇండిగో లేఖవిమాన పైలట్ల పనిగంటలపై పరిమితులను విధిస్తూ గత సంవత్సరం కొన్ని నూతన మార్గదర్శకాలను డీజీసీఏ జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను అమల్లోకి తెచ్చేందుకు అన్ని విమానయాన సంస్థలకు నిర్దిష్ట గడువును ఇచ్చింది. అయితే ఈ గడువులోగా మార్గదర్శకాల మేరకు సంస్థాగత ఏర్పాట్లను ఇండిగో ఎయిర్ లైన్స్ చేసుకోలేకపోయింది. ఈనేపథ్యంలో గత వారం రోజుల వ్యవధిలో ప్రతిరోజు వందలాది విమానాలను ఇండిగో రద్దు చేసుకుంది. ఫలితంగా దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీనిపై ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, సీఓఓ ఇసిడ్రె పోర్క్వెరస్‌లకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన డీజీసీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సర్వీసులు ఎందుకు రద్దు అవుతున్నాయి అనే దానిపై వివరణ ఇవ్వమని ఆ నోటీసుల్లో కోరారు.

## తెలంగాణలో చలి పులి పంజా



**హైదరాబాద్ :**రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత విపరీతంగా పెరగడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నా రు. దాదాపు అన్ని జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై దృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

## ఇండిగోకు డీజీసీఏ షాక్

- 5 శాతం విమానాల సంఖ్య తగ్గింపు!




**ఢిల్లీ, డిసెంబర్ 09:** భారత దేశంలో అతి పెద్ద విమానయాన సంస్థ ఇండిగో ఎయిర్ లైన్స్. 20 సంవత్సరాల చరిత్రలో ఇండిగో మంచి పేరు సంపాదించినా.. డిసెంబర్ 2 నుంచి తీవ్ర సంక్షోభం కొనసాగుతు ంది.ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎక్కువ సంఖ్యలో విమాన షెడ్యూల్స్ కారణంగా సకాలంలో సేవలు అందించలేక ఇబ్బందులు పడుతుంది. ఈ క్రమంలోనే ఇండిగో వింటర్ షెడ్యూల్ లో కొన్ని విమానా స్లాట్స్ ని తగ్గించి.. వాటి ప్లేస్ లో ఇతర ఎయిర్ లైన్స్ ని కేటాయిస్తున్నట్లు కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలోనే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఇండిగో కి షాక్ ఇచ్చింది. ఇండిగో విమాన షెడ్యూల్ ను 5 శాతం తగ్గించినట్లు ప్రకటించింది. ఇండిగో రోజుకు దాదాపు 2,200 దేశీయ, అంతర్జాతీయ విమానాలను నడుపుతుంది.ఉత్తర్వుల ప్రకారం రోజుకు 110 విమానాల సర్వీస్ తగ్గించినట్లవుతుంది. బుధవారం సాయంత్రం వరకు సవరించిన షెడ్యూల్ ని సమర్పించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం ఉదయం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇటీవల ఇండిగోలో ఏర్పడిన సంక్షేమం దృష్ట్యా, మంగళవారం రాజీవ్ భవన్ లో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇండిగో తీసుకుంటున్న నిర్ణయాలు.. రీఫండ్, కస్టమర్ కేర్ ఇతర అంశాలపై చర్చించారు. భవిష్యత్ లో దేశంలో ఇలాంటి సంక్షోభం పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తుంది.

## కేసీఆర్ అంటే పోరాటం రేవంత్ అంటే వెన్నుపోటు



**హైదరాబాద్:** కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ అన్నారు. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం అని, రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్ రావు.. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. 'డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నాం. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదు. తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖులు సమావేశం




**హైదరాబాద్, డిసెంబర్ 09:** స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రముఖలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడు తూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు.24 క్రాఫ్ట్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచిం చారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేటితో అంటే.. మంగళవారంతో ముగియనుంది.

## జాతీయగీతం బెంగాల్‌కు పరిమితం కాదు



**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం వందేమాతరంపై చర్చను చేపట్టిందంటూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తిప్పికొట్టా రు. జాతీయగీతం బెంగాల్‌కు మాత్రమే పరి మితం కాదన్నారు. జాతీయగీతాన్ని రాజకీ యాలతో ముడిపెట్టడం దురదృష్టకర మని వ్యాఖ్యానించారు. జాతీయగీతం 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యసభలో మంగళవారంనాడు జరిగిన చర్చలో అమిత్‌షా పాల్గొన్నారు.వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడంపై చర్చ ఎందుకని కొందరు సభ్యులు ప్రశ్నిస్తున్నారని, అయితే కాలంతో సంబంధం లేకుండా దేశప్రజల్లో వందేమాతరం ఎప్పటికీ స్ఫూర్తి నింపుతూనే ఉందని అమిత్‌షా అన్నారు. ఆ గేయానికి గతంలోనూ ఎంతో ఔన్నత్యం ఉందని, 2047లోనూ ఉంటుందని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భారతీయ వీరులు ప్రపంచంలో అజ్ఞాతంగా ఎక్కడ కలిసినా వందేమాతరం అని నినదించేవారని అన్నారు. వందేమాతర గీతాన్ని ఎందుకు చర్చించాలని ప్రశ్నించే వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముడిపెట్టి వందేమాతరం కీర్తిని తక్కువచేసి చూపాలని కొందరు అనుకుంటున్నారని విమర్శించారు.నేటికీ మన సరిహద్దుల్లో దేశ అంతర్గత భద్రత కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న మన బలగాల నోట నిరం తరం వందేమాతరం మారుమోగుతోందని అన్నారు. తరతరాలకు వందేమాతరం స్ఫూర్తిని స్తోందని, వందేమాతర గీతంపై ఉభయసభల్లోనూ చర్చ జరపడం వల్ల భవిష్యత్ తరాలవారు కూడా మన జాతీయగీతం ప్రాధాన్యత, కీర్తిని తెలుసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. వందేమాతరం అంటూ నినదించిన వారిని ఇందిరాగాంధీ జైళ్లలో పెట్టించారని చెప్పారు. వందేమాతరంపై సోమవారంనాడు చర్చ జరిగినప్పుడు కూడా గాంధీ ఫ్యామిలీకి చెందిన ఇద్దరు గైర్హాజరయ్యారని గుర్తుచేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి సైలెంట్ పీరియడ్ అమలు

**- ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు పటిష్ట బందోబస్తు ఎన్నికలు పూర్తయ్యే వరకు 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్ అమల్లో**

**- శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు**

**- జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు**



మెదక్ డిసెంబర్ 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలు మొదటి విడతగా రేగోడ్, హవెలిఘణపూర్, టేక్మాల్, అల్లాదుర్గ్, పాపన్నపేట్, పెద్ద శంకరంపేట్ మండలాల్లో 11-12-2025 న జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పోలింగ్ కేంద్రాలు సీసీ కెమెరాల నిఘా లో ఉంటాయని తెలిపారు.పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి 09-12-2025 సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం పూర్తిగా నిషేధమని తెలిపారు.ఎంసీసీ మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఉల్లంఘనలు జరిగితే ఎన్నిక రద్దు అయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మద్యం, డబ్బుల పంపిణీ చేసినా, గొడవలు లేదా అల్లర్లు సృష్టించినా వారిపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మొదటి విడత ఎన్నికల నిర్వహణ కోసం మూడు అంచెల భద్రతా వ్యవస్థతో మొత్తం 750 మంది పోలీసు సిబ్బందిని నియమించి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గారు పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఈ బందోబస్తు కొనసాగుతుందని అన్నారు.
ఎన్నికలు ముగిసే వరకు 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ముగ్గురికి మించి గుంపులుగా ఉండడం నిషేదమని తెలిపారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, అసత్య సమాచారం, వదంతులు వ్యాప్తి చేసే వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే విధంగా సోషల్ మీడియా దుర్వినియోగం జరిగితే సంబంధిత వ్యక్తులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు లేదా ఏ విధమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి ప్రచారానికొచ్చిన వారు స్థానికంగా ఉండకూడదని, 09-12-2025 సాయంత్రం 5 గంటలులోపు ఖాళీ చేయాలని ఆదేశించారు.

# ఉద్యమ ఫలితమే తెలంగాణ ఏర్పాటు

**- డిసెంబర్ 9న రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగు..**

**- కేసీఆర్ దీక్ష ఫలితమే పోరాటమే విజయ్ దివాస్.**

**- మెదక్ మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్.**

**- పట్టణపార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు**





మెదక్ డిసెంబర్ 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

తుది దశ తెలంగాణ ఉద్యమ ఫలితంగా రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడిన రోజు డిసెంబర్ 9 విజయ్ దివస్ అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ అన్నారు.మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విజయ్ దివస్ కార్యక్రమంలో భాగంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ ,పట్టణపార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేదర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం తెలంగాణ తల్లి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. విజయానికి సూచికగా పింక్ బెలూన్లను ఎగురవేశారు..ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ , పట్టణపార్టీ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు మాట్లాడుతూ. సబ్బండ వర్గాల పోరాటం, అమరుల త్యాగం, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16 ఏండ్లయిందని చెప్పారు. నవంబర్ 29 దీక్ష దివాస్ లేకుంటే డిసెంబర్ 9 విజయ్ దివాస్ లేదని, డిసెంబర్ 9 లేకుంటే జూన్ 2 లేదని వెల్లడించారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని గుర్తుచేశారు. డిసెంబర్ 9నే 60 ఏండ్ల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వల్ల ఒక రూపం వచ్చిందని తెలిపారు. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును నేడు విజయ్ దివస్ అని పేర్కొన్నారు. కేసీఆర్‌దీక్ష, తెలంగాణ పోరాటం, విద్యార్థుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్తు తరాలకు గుర్తుచేయాలని తెలిపారు. దీక్ష దివాస్ ఫలితంగా నేడు విజయ్ దేవస్ అని అన్నారు. కెసిఆర్ గారి పోరాటం దీక్ష దివాసులు చావు నోటి దగ్గర దాక వెళ్లి చివరి దశలో ఉండగా సంపన్న వర్గాల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 9 ప్రకటించారని చెప్పారు. కెసిఆర్ గారి ఆమరణ దీక్ష సంపన్న వర్గాల పోరాట ఫలితమే సంపూర్ణ కృషితో యావత్ ప్రపంచం పోరాడిన రోజు తెలంగాణ వచ్చిందని అన్నారు. ఈ తెలంగాణ పోరాటంలో ఎందరో విద్యార్థులు అమరులయ్యారని వారిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కొట్టాల విశ్వం ఆర్కే శ్రీనివాస్ జయరాజ్, మాయ మల్లేశం, సోహెల్,నాయకులు కిష్టయ్య, మోచి. కిషన్, గట్టేష్, నగేష్, మహమ్మద్ హుస్సేన్,జుబెర్ అహ్మద్,శ్రీకాంత్,సంతోష్, నరేష్, లక్ష్మీనారాయణ, మధు, శంకర్, ఇస్మాయిల్, రామచంద్రారెడ్డి, యాదగిరి, లక్ష్మణ్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పూర్తి తరతరాల పాటు వికసించాలి.

# డిఆర్ఓ భుజంగరావు అదనపుఎస్పీ మహేందర్

**- కలెక్టరేట్లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్**





మెదక్ డిసెంబర్ 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించిన జిల్లా అధికారులు సిబ్బందిరోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహణ. మెదక్ జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ అవతరణ ఉత్సవం పురస్కరించుకొని రోడ్లు భవనాల శాఖ ఘనంగా ఏర్పాటు చేసింది. ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు,డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్, ఇతర జిల్లా అధికారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ ప్రజలలో ఐక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రతీకగా తెలంగాణ తల్లి నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఠ10 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠంతో కలిపి మొత్తం 16 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ చేసుకోవడం జరిగిందని. తెలంగాణ అమరవీరుల త్యాగాలను కొనియాడుతూ, తెలంగాణ తల్లి యొక్క గొప్పదనాన్ని సుదీర్ఘంగా వివరించారు.అదనపు ఎస్పీ మహేందర్ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం శుభ పరిణామం అన్నారు..కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం, ఏర్పాటు చేయడంతో వివిధ పనులపై అక్కడికి వెళ్లే ప్రజలను ఆకట్టుకుంటుంది. అని చెప్పారు.
అంతకుముందు జయ జయహే తెలంగాణ గీతాన్ని జిల్లా అధికారులు సిబ్బంది ఆలపించారుఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ వేణు, డి.ఈ టెక్నికల్ కరుణ, ఏ డబ్ల్యు. ఈ అరుణ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, పరిపాలన అధికారి యూనస్, వివిధ శాఖల అధికారులు,కలెక్టరేట్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ రోజు స్థానిక సెలవు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**




మెదక్ డిసెంబర్ 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

జిల్లాలో మూడు విడత లుగా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా... ఆయా మండలాల్లో. పోలింగ్ రోజు స్థానిక సెలవులు ఇవ్వనున్నట్లు లిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతుం డగా.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయా మండలాలలో స్థానికంగా సెలవులు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 - మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు.





మెదక్ డిసెంబర్ 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

మంగళవారం హైదరాబాద్ నుండి మొదటి దశ ఎన్నికలు నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పి, సాధారణ, వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో జరగనున్న రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా, మొదటి విడత పోలింగ్ తేదీ 11.12.2025 నాడు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.
పోలింగ్ తేదీ: 11 డిసెంబర్ 2025
ఎన్నికలు జరుగుతున్న గ్రామ పంచాయతీలు: 3,834
ఎన్నికలు జరుగుతున్న వార్డులు: 27,628
మొత్తం ఓటర్లు: 56,19,430
ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు: 37,562
పోటీలో ఉన్న అభ్యర్థులు:సర్పంచ్ పదవికి: 12,960 మంది
వార్డు సభ్యులకు: 65,455 మంది
ఓటింగ్ ప్రక్రియ మరియు గుర్తింపు పత్రాలు
ఓటరు స్లిప్పు ఓటర్ స్లిప్ కేవలం సమాచారం కోసమే, దీనిని గుర్తింపు పత్రంగా ఐడెంటిటీ ప్రూఫ్ పరిగణించరని, ఓటు వేయడానికి ఓటరు జాబితాలో పేరు ఉండటం తప్పనిసరి అన్నారు.
ఓటర్లు తమ గుర్తింపు కోసం ఎపిక్ కార్డు (ఓటరు ఐడి) లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించిన ఈ క్రింది 18 ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదో ఒక దానిని చూపించవచ్చని స్పష్టం చేశారు.- ఆధార్ కార్డు - పాస్‌పోర్ట్ - డ్రైవింగ్ లైసెన్స్ - పాన్ కార్డు పాన్ కార్డు
- బ్యాంక్/పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్ ఫోటోతో- రేషన్ కార్డు ఫోటోతో- పట్టాదారు పాస్‌బుక్ - ఎం ఎన్ ఆర్ ఇ జి ఏ జాబ్ కార్డు- దివ్యాంగుల ధృవీకరణ పత్రం ఫోటోతో - పెన్షన్ పత్రాలు, మొదలగునవి.- పోలింగ్ రోజు నిబంధనలు - పోలింగ్ ప్రారంభానికి ఒక గంట ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ మక్ పోల్ నిర్వహించబడుతుందని తెలిపారు. - పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించబడవని, - పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధించబడినట్లు తెలిపారు.- పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి మద్యం లిక్కర్ అమ్మకాలు మరియు పంపిణీ పై నిషేధం అమలులో ఉంటుందన్నారు.
- కౌంటింగ్ లెక్కింపు - పోలింగ్ ముగిసిన వెంటనే, పోలింగ్ కేంద్రాలలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని,- ఫలితాల ప్రకటన అనంతరం వెంటనే ఉప-సర్పంచ్ ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించబడుతుందన్నారు.- ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించినట్లు తెలిపారు.ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వంటి గంట వరకు పోలింగ్ 2 గంటల తర్వాత తదుపరి వెంటనే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆమె సూచించారు.మెదటి దశలో జరుగనున్న 6 మండలాల్లో ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం హైదరాబాద్ నుండి మొదటి దశ పోలింగ్, పోలింగ్ మెటిరియల్ పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పీలు, సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, ఎస్పి శ్రీనివాసరావు, సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్, వ్యయ పరిశీలకులు ఎండీ జుల్ఫేకర్ అలీ ,అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, జడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 6 మండలాల్లో గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహణకు అని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు., 76 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్పంచ్,వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహణకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు ఫోర్ టైర్ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి రూటులో పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల సామగ్రి తరలింపుకు ఎస్కార్ట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు జరుగనున్న 6 మండలాలకు మూడవ విడత ర్యాన్డ మైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు.

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
బుధవారం, 10 డిసెంబర్ 2025

# కవితపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆరోపణలు

**హైదరాబాద్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మార్తె కల్వకుంట్ల కవితపై కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మా ధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత సో మవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించి.. నియో జకవర్గ అభివృద్ధిపై విమర్శలు చేసిన నేపథ్యంలో.. దీనికి కౌంట ర్‌గా కృష్ణారావు ఘాటు వ్యాఖ్యలు చేయటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.కవిత సోమవారం జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లిలో పర్యటించి వై జంక్షన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కూకట్‌పల్లి హైదరాబాద్‌కు కామధేనువుగా మారిందని ఇక్కడ సుమారు రూ. 2,000 కోట్ల రూపా యల విలువైన భూములను గత ప్రభుత్వం విక్రయించినప్పటికీ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆమె విమర్శించారు.కవిత చేసిన ఈ విమర్శలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అదే స్థాయిలో, వ్యక్తిగత ఆరోపణలతో కౌంటర్ ఇచ్చారు. కవిత చరిత్ర ఏంటో తనకు బాగా తెలుసునని, ఆమె ఏ బంగారం దుకాణాన్ని వదల్లేదని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కవిత సంగతి.. ఆమె భర్త సంగతి తనకు పూర్తిగా



తెలుసునని అన్నారు. 'మంత్రి పదవులు ఎంతకు అమ్ముకున్నావో అందరికీ తెలుసు. నీ బండారం బయటపెడితే నువ్వు బయట కూడా తిరగ లేవు' అని కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై ఉన్న అభిమానంతోనే తాము ఇప్పటి వరకు కవితపై మాట్లాడలేదని స్పష్టం చేశారు.పార్టీలో కీలక నేత అయిన మాజీ మంత్రి హరీశ్ రావును పార్టీ నుంచి వెళ్లగొట్టాలని కవిత ప్లాన్ వేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, కేటీఆర్‌ను అరెస్ట్ చేయించి ఆ తరువాత దోచుకు తినడానికే ప్లాన్ చేశారని మండిపడ్డారు. కవిత భర్త అక్రమాల చిట్టా తన వద్ద ఉందని కూడా కృష్ణారావు హెచ్చరించారు. కవిత లిక్కర్ క్వీన్ అని.. అందుకు ఆమె ఇంట్లో పెరుగుతున్న పెంపుడు కుక్కే నిదర్శనమన్నారు. ఆ కక్కకు ఆమె విస్కీ అని పేరుపెట్టారని.. దీన్నిబట్టే ఆమె లిక్కర్ వ్యాపారం గురి ంచి అర్థం చేసుకోవచ్చునని అన్నారు.కాగా, కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. పార్టీ వ్యతిరేక కార్యక లపాలకు పాల్పడుతున్నారని రెండు నెలల క్రితం ఆమెను అధి నేత కేసీఆర్ సస్పెండ్ చేసారు. ఆ తర్వాత ఆమె జాగృతి పేరుతో కార్యకలపాలు సాగిస్తున్నారు. జనం బాట పేరుతో రాష్ట్రవ్యాప్త పర్యటనకు వెళ్లారు. గతంలో హరీష్ రావుపై.. ఇటీవల మాజీ మంత్రి మల్లారెడ్డిపైనా అవినీతి ఆరోపణలు చేశారు. దీంతో తాజాగా మాధవరం కృష్ణారావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

## కాల్పులు జరుపుతాం, బాంబు వేస్తాం
## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు మెయిల్

**హైదరాబాద్, డిసెంబర్ 9:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరో బాంబు బెదిరింపు తీవ్ర కలకలం రేపుతోంది. ఒకేరోజు రెండు సార్లు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో ఎయిర్‌పోర్టు సిబ్బంది అప్రమత్తమయ్యారు. తమకు ఒక మిలియన్ ఇవ్వాలని గుర్తుతెలియని వ్యక్తులు డిమాండ్ చేస్తూ మెయిల్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే ఎయిర్‌పోర్టులోని జనాలపై




కాల్పులు జరపడమే కాకుండా బాంబు వేస్తామని మెయిల్ చేశారు. అంతేకాకుండా అమెరికా వెళ్ళే విమానాన్ని హైజాక్ చేసి బెంగళూరులో కూల్చివేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి నుంచి మెయిల్ వచ్చింది. బెదిరింపు వచ్చిన మెయిల్, ఫోన్ నెంబర్ వివరాలను ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. మెయిల్ గుర్తించారు.కాగా.. ఈరోజు ఉదయం కూడా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. జాస్పర్ పకార్ట్ అనే (అమెరికా న్యూయార్క్) వ్యక్తి బాంబు బెదిరింపు మెయిల్ చేసినట్టు అధికారులు గుర్తించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి అమెరికా వెళ్ళే విమానాల్లో బాంబు ఉందని విమానాలు టేకాఫ్ అయిన పది నిమిషాల్లో బాంబు పేలుస్తానంటూ బెదిరింపు మెయిల్ పెట్టాడు. బాంబు పేలకూడదు అంటే ఒక మిలియన్ డాలర్‌లు ఇవ్వాలని బెదిరింపులకు దిగాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఎయిర్ పోర్ట్ అధికారులు ఎయిర్ పోర్ట్‌లో అన్ని ప్రాంతాలను తనిఖీలు నిర్వహించారు. అయితే రెండో సారి కూడా అలాంటి మెయిల్ రావడంతో విమానాశ్రయ సిబ్బంది మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి

**హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 9:** మేడారం జాతరకు వచ్చే భక్తులందరూ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని వరంగల్ ఆర్టీసీ రీజినల్ ఎండీ విజయభాను సూచించారు. గత మేడారం జాతరలో ట్రాఫిక్ జామ్ వల్ల ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిందని తెలిపారు. ఈ ట్రాఫిక్ జామ్‌కి కారణం సొంత వాహనాలు విరివిగా రావడమేనని అన్నారు. ప్రైవేటు వాహనాలు నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్ వలన ట్రాఫిక్ జామ్ జరిగి మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ప్రైవేట్ వాహనాల వలన జాతర సమయంలో ప్రమాదాలు కూడా జరిగాయని కావున అమ్మవార్లను దర్శించుకోవడానికి మేడారం వచ్చే భక్తులందరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలన్నారు.మేడారం జాతర సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లు, నడపవలసిన బస్సులు, సిబ్బందికి ప్రయాణికులకు ఏర్పాటు చేయవలసిన సౌకర్యాల గురించి వరంగల్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల



మెకానికల్ సూపర్‌వైజర్‌లు, ఎస్‌డీఐలు, సేఫ్టీ వార్డెన్లు, స్టోర్ సూపర్‌వైజర్లతో వరంగల్ రీజియన్ మేనేజర్ సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని పనులను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. డిపోల వారీగా ఆపరేషన్లకు సంబంధించి పలు సూచనలు చేశారు. మేడారం జాతర 2026 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరగనుందని జాతర కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం గత జాతర సందర్భంగా నడిపిన బస్సులు ప్రయాణికుల కోసం చేసిన ఏర్పాట్లను ఈ జాతరలో నడపాల్సిన బస్సులకు సంబంధించిన ఏర్పాట్లు, సిబ్బందికి, ప్రయాణికుల సౌకర్యాల గురించి సమావేశంలో చర్చించారు. మేడారం జాతర కోసం నడిచే బస్సులన్నీ ఒకే లైన్‌లో ఒకదాని తర్వాత ఒకటి వెళ్లేలా డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు మీద బస్సుల ఆపరేషన్ సింగిల్ లైన్‌లో ఉండేలా చూసుకోవాలని, జాతరకు నడపాల్సిన అన్ని బస్సులను ముందుగానే తనిఖీ చేసి, తగిన మరమ్మతులు చేసి జాతరకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. జాతర సమయంలో ఎలాంటి బస్సు రిపేర్లు కానీ ఫెయిల్యూర్లు కానీ రాకుండా చూసుకోవాలన్నారు.

# కడియం శ్రీహరి పదవిలో ఉండేది మూడు నెలలే


**లింగాల గణపురం :** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై పార్టీ ఫిరాయింపుల వేటు మూడు నెలల్లోపు పడుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని పలు గ్రామాల్లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ఇంకా మూడేళ్లు ఎమ్మెల్యేగా ఉంటానని, ఎంపీగా కడియం కావ్య ఉంటుందని కడియం కలలు కంటున్నాడు. రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించకపోతే తాను ఆ గ్రామాలకు నయా పైసా ఇవ్వనని ఓటర్లను కడియం బెదిరిస్తున్నాడని పల్లా ఆరోపించారు. గ్రామపంచాయతీ నిధులు ఏమైనా కడియం అబ్బ సొమ్ము అంటూ విరుచుకుపడ్డారు. కోన్ కిస్కా గొట్టం గాళ్ల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. ఖబర్దార్ కడియం పిచ్చి వేషాలేస్తే బీఆర్ఎస్ ఉద్యమించి తాటతీస్తుందని ఆయన హెచ్చరించారు. సమావేశాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు సేవేలి సంపత్, చిట్ల జయశ్రీ, ఉపేందర్ రెడ్డి, దుంబాల భాస్కర్ రెడ్డి, గ్రామాల బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలు ప్రతి ఒక్కరి బాధ్యత : సీపీ సునీల్ దత్

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 09 :** గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు, రాజకీయ నాయకుల బాధ్యత ఉంటుందని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట సర్కిల్ వద్ద గల రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం రూరల్ మండలంకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 14న మండలంలోని గ్రామ పంచాయతీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ప్రచార కార్యక్రమాలు ముగించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున, ఎన్నికల అధికారుల తరఫున అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతు ఒదన్నారు. గ్రామంలో ఎలాంటి అలజడులు, గొడవలకు తావివోవద్దని, వ్యక్తిగత వివాదాలకు చోటు ఇవ్వరాదన్నారు. ఎన్నికల నియమాలను తప్పకుండా పాటించాలని, ఉల్లంఘిస్తే



కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఎన్నికల అధికారులు మాట్లాడుతూ.. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తే ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. 5 వేల లోపు ఓటర్లు కలిగిన గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.1,50,000, వార్డు అభ్యర్థి రూ.30 వేల లోపు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. గ్రామాల్లో అభ్యర్థులు చేసే ఖర్చుపై ప్రత్యేకంగా షాడో టీంలు పసిగడుతున్నాయన్నారు. ఓటర్లను పోలింగ్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చే బాధ్యత ఎన్నికల అధికారులే చూసుకుంటారని, రాజకీయ పార్టీల నాయకులు జోక్యం చేసుకోవద్దన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగితేనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని తద్వారా గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుం దన్నారు.ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వొచ్చన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఎట్టి పరిస్థితిలో ర్యాలీలు, డీజేలకు అనుమతి ఉండబోదన్నారు. విజయం సాధించిన అభ్యర్థులు, పరాజయం పాలైన అభ్యర్థులను కించపరిచే విధంగా ప్రవర్తిస్తే పోలీస్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదు అయితే జీవితాంతం వెంటాడుతాయని, ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీ పీ సీ (ఏ ఆర్) విజయ్ కుమార్, శిక్షణ కలెక్టర్ అపూర్వ, తాసీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్, సిఐలు ముష్కరాజ్, తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించుకోవాలి



**హనుమకొండ రస్తా, డిసెంబర్ 8:** బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి పోస్టర్లను బీసీ జేఏసీ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలోగానీ, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్‌లలో జరిగిన బహిరంగ సభలోగానీ సీఎం రేవంత్‌రెడ్డిగానీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆ మాటే మాట్లాడడం లేదన్నారు. బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడారని ఆయన మండిపడ్డారు. ఇక సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీని కలిసిన సందర్భంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 09:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారించి.. ఈ నిర్ణయం తీసుకుంది. అసలు అయితే ఈ పిటిషన్‌పై నవంబర్ 18వ తేదీనే వాదనలు జరగాల్సి ఉంది. కానీ ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో.. ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది.ఇక ఈ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్



ఇవ్వకుండా విసిగించడంతోపాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనలను వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రిసెట్ చేయ్యాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.ఇంతకీ ఏం జరిగిందంటే.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురి కీలక నేతలపై ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు సైతం ఆరోపించారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది.

## తెలంగాణలో స్కూళ్లకు 6 రోజులపాటు సెలవు

**హైదరాబాద్:** సాధారణంగా స్కూల్ విద్యార్థులు ఎప్పుడు హాలిడేస్ వస్తాయా.. ఎలా ఎంజాయ్ చేయాలా అని తెగ ఎదురు చూస్తుంటారు. ఎప్పుడూ చదువులో మునిగిపోయే విద్యార్థులకు హాలిడేస్ ఎంతో రిలాక్స్ ఇస్తుంటాయి. వారాంతపు సెలవులు, పండగలు, ఇతర సెలవులతో ఒత్తిడి తగ్గి సరదాగా గడిపే అవకాశం లభిస్తుంది. ఆ సమయంలో ఆటలు ఆడటం, కొత్త




విషయాలు తెలుసుకోవడం, కుటుంబంతో విహారయాత్రలకు వెళ్లే ఛాన్స్ ఉంటుంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలలకు ఆరు రోజులపాటు సెలవులు రాబోతున్నాయి. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఏకంగా ఆరు రోజుల పాటు సెలవులు దొరకనున్నాయి. తొలి విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 10, 11 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు కూడా జారీ చేశారు.ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 13, 14 తేదీల్లో జరగనున్నాయి. ఆ రెండు రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో రెండు రోజులు కలిసి వచ్చాయి. మూడో విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 16, 17 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ప్రకటించారు. ఎందుకంటే పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడంనిర్ణయం తీసుకుంది. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్, కార్మికులకు నెలవారి వేతనంతో కూడిన హాలిడే 11వ తేదీన ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వు జారీ చేసింది. ఇదిలా ఉంటే.. డిసెంబర్ 25న క్రిస్మస్ పండగ, 26న బాక్సింగ్ డే, 28 ఆదివారం స్కూల్స్ కి సెలవులు రావడంతో విద్యార్థులు ఖుషీ ఖుషీగా ఉన్నట్లు తెలుస్తోంది.

# రోజూ 300 మంది ప్రభుత్వ ఆస్పత్రులకు క్యూ కడుతున్న బాధితులు

హైదరాబాద్ : కుక్క కాటు కేసులు ఆస్పత్రుల్లో ఇటీవల పెరుగుతున్నాయి. ఐపీఎంకు, ఫీవర్ ఆస్పత్రికి బాధితులు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు కుక్కకాటు బాధితులు రోజుకు 300 మందికి పైగా వస్తున్నారని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. కుక్కకాటుకు గురైన వారికి నారాయణగూడ ఐపీఎంలో టీకా సదుపాయం ఉంది. నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో టీకాలు, వ్యాక్సిన్ వేస్తున్నారు. అన్ని ప్రభుత్వ, పట్టణ ప్రాథమిక, జిల్లా ఆస్పత్రుల్లో వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి.ఫీవర్ ఆస్పత్రికి కుక్క కాటు బాధితుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఆస్పత్రిలో కుక్కకాటు వ్యాక్సిన్ ఇవ్వడంతో పాటు రేబిస్ బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఫీవర్ ఆస్పత్రిలో 2023లో 27,172 మందికి చికిత్స అందించగా, 13 మంది రేబిస్?తో చనిపోయారు. 2024లో 29,054 మందికి చికిత్స చేయగా, 16 మంది చనిపోయారు. ఈ ఏడాది 24,705 మందికి వైద్యం అందించారు. 34 మంది రేబిసతో మృతిచెందారు.– ఫీవర్ ఆస్పత్రికి రోజుకు సగటున 60 నుంచి 80 కేసులు వస్తున్నాయి. నెలలో ఒకటి, రెండు కేసులు రేబిసకు సంబంధించినవి ఉంటున్నాయి. ప్రతీ ఏడాది 20 వేలమంది టీకాలు వేసుకుంటున్నారు.– నారాయణగూడ ఐపీఎంకు ఈ ఏడాది ఇప్పటి వరకు 33,765 మంది కుక్కకాటు బాధితులకు వ్యాక్సిన్



ఇచ్చారు. ఐపీఎంను ప్రతీనెల 2,200 నుంచి 2,600 మంది కుక్కకాటు బాధితులు ఆశ్రయిస్తున్నారు.– హయత్‌నగర్ ఆస్పత్రిలో నెలకు 400 మంది చికిత్స పొందుతున్నారు. వనస్థలిపురం ఆస్పత్రికి నెలకు 275–300 మందికి కుక్కకాటు టీకాలు వేస్తున్నారు.– రాజేంద్రనగర్ ఆరోగ్య కేంద్రంలో నెలకు 90–100 మంది, హయత్‌నగర్ నెలకు 300 మంది టీకాలు వేయించుకుంటున్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి.– శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, దుండిగల్, షాపూర్‌నగర్, సూరారం ఆరోగ్య కేంద్రాలకు రోజుకు 5 నుంచి 10 మంది కుక్కకాటు బాధితులు వెళ్తున్నారు.– పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోజుకు పది మందికిపైగా కుక్కకాటు బాధితులు వ్యాక్సిన్లు వేయించుకుంటున్నారు.– కింగ్‌కోఠి, అమీర్‌పేట ప్రభుత్వ జిల్లా ఆస్పత్రులు, కొండాపూర్, వనస్థలిపురం, హయత్‌నగర్ ఆస్పత్రులతోపాటు, కుత్బుల్లాపూర్, దుండిగల్, షాపూర్‌నగర్, సూరారం, శేరిలింగంపల్లి, హఫీజ్‌పేట, రాయదుర్గం ఆరోగ్య కేంద్రాలలో కుక్కకాటుకు వ్యాక్సిన్ వేస్తున్నారు.– ఫీవర్ ఆస్పత్రికి రేబిస్ బాధితుల సంఖ్య పెరుగు తుంది. ప్రతీనెల ఒకరిద్దరు ఆస్పత్రిలో చేరుతున్నారు.కుక్క కరిస్తే.కుక్క కరిస్తే వెంటనే ఫస్ట్ ఎయిడ్ చేసుకుని వైద్యుడి వద్దకు వెళ్లి టీటీ ఇంజెక్షన్ చేయించుకోవాలి. తర్వాత టీకా, వ్యాక్సిన్ వేయించుకోవాలి. కుక్క కాటుకు గురైన వారికి యాంటీరెబీస్ వ్యాక్సిన్(ఏఆర్వీ), రేబీస్ ఇమ్యునోగ్లాబులిన్(రిగ్)వ్యాక్సిన్‌లు ఇస్తామని వైద్యులు తెలిపారు.– కుక్క కరచిన చోట కారం, పసుపు వంటివి వేసి కట్టు కట్టవద్దు– సొంత వైద్యం, చిట్కా, నాటు వైద్యం చేయొద్దు– కుక్క కరిసిన ప్రాంతాన్ని డెటాయిల్, సబ్బుతో శుభ్రంగా కడగాలి– కుక్క కరిచిన భాగంలో ఆయింటిమెంట్ పెట్టాలి.తీవ్రతను బట్టి వ్యాక్సిన్.రేబిస్ వ్యాధి సోకితే ప్రాణానికి ముప్పు. పిచ్చికుక్క, వీధికుక్కలు, పెంపుడు కుక్కలు కరిచినా వెంటనే వైద్య చికిత్సలు తీసుకోవాలి. టీకా వేయించుకున్న తర్వాత 48 గంటల్లోగా తీవ్రతను బట్టి ఇమ్యున్ గ్లోబులిన్ (రిగ్)వ్యాక్సిన్ తీసుకోవాలి. రేబిస్ వ్యాధి ఉన్న కుక్క కరిస్తే దానికి అనుగుణంగా అవసరమైన వ్యాక్సిన్ వేయించుకోకపోతే ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంది. రేబీస్ సోకిన వారిలో జ్వరం, కన్ఫ్యూజన్, యాంగ్జయిటీతో పాటు హైడ్రో ఫోబియా, ఫొటో ఫోబియా, ఎయిర్ ఫోబియా ఉంటాయి.

మెదక్ టుడే MEDAK TODAY RNI NO : TELTEL/2023/88524
బుధవారం, 10 డిసెంబర్ 2025

# బీఎల్ఓలను బెదిరించడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం- అరాచకానికి దారితీస్తుందని వ్యాఖ్య

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) 2.0లో భాగంగా పనిచేస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్ఓ), ఇతర అధికారులు, బంగాల్ సహా ఇతర రాష్ట్రాల్లో బెదిరింపులకు గురవుతుండడాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి కేసులను తమ దృష్టికి తీసుకురావాలని ఎన్నికల కమిషన్ (ఈసీ)ని కోరింది. లేకుంటే 'ఇది అరాచకానికి దారితీస్తుంది' అని వ్యాఖ్యానించింది.వాస్తవానికి ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్ 2.0కు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం సహకరించడం లేదు. దీనిని తీవ్రంగా పరిగణించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పోల్ ప్యానల్‌కు సూచించింది."ఎస్ఐఆర్‌కు సహకరించకపోవడం, బీఎల్ఓల పనికి ఆటంకాలు కలిగించడం, బెదిరించడం లాంటి ఘటనలను మా దృష్టికి తీసుకురండి. మేము వారికి తగిన ఉత్తర్వులు జారీ చేస్తాం" అని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీకి ధర్మాసనం చెప్పింది.పోలీసులను వాడతాం! రాకేశ్ ద్వివేదీ తన వాదనలు వినిపిస్తూ, 'పరిస్థితి మరింత తీవ్రమైతే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని పోలీసులను తమ డిప్యుటేషన్ కిందకు తీసుకురావడం తప్ప ఈసీకి మరో మార్గం లేదని' అన్నారు. అయితే 'ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే



వరకు పోలీసులను ఈసీ తన అధికార పరిధిలోకి తీసుకోలేదని' జస్టిస్ బాగ్చి స్పష్టం చేశారు.దీనితో 'ఎస్ఐఆర్ విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలు, ఇతర అధికారులను బెదిరింపులకు గురిచేసినప్పుడు, అలాంటి సమస్యలను పరిష్కరించడానికి ఎలక్షన్ కమిషన్‌కు అన్ని రాజ్యాంగ అధికారాలు ఉన్నాయని' రాకేశ్ ద్వివేది అన్నారు. 'ఎలాగైనా పరిస్థితులను చక్కదిద్దండి లేకపోతే అది అరాచకానికి దారితీస్తుంది. ఇది తీవ్రమైన సమస్య' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.ఇక బంగాల్‌లో తీవ్ర ఒత్తిడికి గురికావడం వల్లే బీఎల్?ఓలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే వాదనను రాకేశ్ ద్వివేదీ తోసిపుచ్చారు. బీఎల్ఓలు ఒత్తిడికి గురవుతున్నారనే ప్రశ్నే లేదని పేర్కొన్నారు. ఎందుకంటే బీఎల్ఓలు రోజుకు 6 లేదా 7 ఇళ్లను, 30 నుంచి 35 మంది ఓటర్ల వివరాలను మాత్రమే తీసుకుంటారని చెప్పారు.దీనితో "బీఎల్?ఓలు చేసేది డెస్క్? పని కాదు. వాళ్లు ఇంటింటికీ వెళ్లి, ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నింపాల్సి ఉంటుంది. ఆపై దానిని అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇది పైకి కనిపించేంత సులభమైన పనికాదు" అని జస్టిస్ బాగ్చి అన్నారు.ఇక పిటిషనర్ సనాతని సంసద్, ఇతరుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది వి.గిరి తన వాదనలు వినిపిస్తూ, ఎస్ఐఆర్ పని చేస్తున్న బీఎల్?ఓలను, ఇతర అధికారులను హింసిస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాదు వారిని రక్షించాలని ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# ప్రయాణికుల భద్రతపై రాజీపడే ప్రసక్తి లేదు

ఎంత పెద్ద విమానయాన సంస్థ అయినా ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదన్నారు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు. ఇండిగో సంక్షోభంపై లోక్‌సభలో మాట్లాడిన ఆయన, దీనికి ఇండిగో బాధ్యత వహించాలని చెప్పారు. సేవలు క్రమంగా సాధారణస్థితికి చేరుతున్నాయని లోక్ సభకు వెల్లడించారు. రద్దయిన విమానాలకు సంబంధించిన రిఫండ్, లగేజీ విషయాలతో పాటు ఎయిర్‌పోర్టుల్లో రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆయన వివరించారు."రోస్టరింగ్ అంశంపై ఇండిగోలో సమస్య తలెత్తింది. ఇండిగో సాఫ్ట్‌వేర్ సమస్యపై విచారణకు ఆదేశించాం. ప్రయాణికుల భద్రతపై రాజీపడే ప్రసక్తి లేదు. ప్రయాణికులు ఇబ్బంది పడితే యాజమాన్యాలే బాధ్యత వహించాలి. జవాబుదారీగా వ్యవహరించాల్సిన బాధ్యత యాజమాన్యానిదే. ఎంత పెద్ద సంస్థ అయినా, ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదు.పైలట్ల కొరత నివారించేందుకు శాస్త్రీయంగా రివైజ్డ్ ఫ్లైట్ టైమ్ లిమిటేషన్ అమలు చేశాం. ప్రయాణికుల భద్రతకు ఈ సంస్కరణలు తప్పనిసరి. వీటిపై రాజీపడే ప్రసక్తే లేదు. ప్రభుత్వం బలమైన, పోటీతత్వ విమానయాన పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని నిశ్చయించుకుంది. అంతకుముందు సంబంధిత భాగస్వాములను సంప్రదించిన తర్వాత డీజీసీఏ దశలవారీగా ఆ ప్రణాళికను అమలుచేసింది. ఈ నిబంధనను అమలు చేసేందుకు ఇండిగో సమ్మతి తెలిపింది. శీతాకాల షెడ్యూల్ సన్నద్ధతను నిర్ధారించింది. కానీ



అంతర్గత రోస్టరింగ్ అంతరాయాల కారణంగా పెద్దసంఖ్యలో సర్వీసులను రద్దుచేయటం వల్ల వేలాదిమంది ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. పౌర విమానయాన శాఖ సూచన మేరకు డీజీసీఎం దర్యాప్తునకు ఆదేశించింది. ఇండిగో సీఈవో, సీవోవోలకు షోకాజు నోటీసులు ఇచ్చాం. విమానాల షెడ్యూల్‌ను మార్చాలని, సిబ్బందిని పెంచాలని, ప్రయాణికుల సేవలు మెరుగుపర్చాలని, ఆలస్యం చేయకుండా విమానాల రాకపోకలను సాధారణస్థితి తేవాలని సూచించాం. "

**– కె.రామ్మోహన్‌నాయుడు, పౌర విమానయాన శాఖ మంత్రి**

'దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎయిర్‌పోర్టుల్లో సాధారణ పరిస్థితులు'ఇండిగో ఎయిర్‌లైన్స్ సేవలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నట్లు పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు లోక్‌సభలో చెప్పారు. "ఇండిగోలో తలెత్తిన సంక్షోభం వేగంగా సాధారణ పరిస్థితికి చేరుకుంటుంది. డిసెంబర్? 5న కేవలం 706 ఇండిగో విమాన సర్వీసులు నడవగా, సోమవారం దాదాపు 1,800 విమాన సర్వీసులను నడిపింది. ప్రస్తుత ఇండిగో సంక్షోభం క్రమంగా సాధారణ స్థితికి వస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎయిర్?పోర్టుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి." అని అన్నారు.ఇండిగో శీతాకాల విమానాల సంఖ్యలో 5శాతం కోతవందల సంఖ్యలో సర్వీసుల రద్దు, అంతరాయాల నేపథ్యంలో పౌర విమానయాన శాఖ డైరెక్టరేట్ జనరల్–ఇండిగో శీతాకాల విమానాల సంఖ్యలో 5శాతం కోత విధించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా అధిక డిమాండ్, అధిక ఫ్రీక్వెన్సీ ఉన్న మార్గాల్లో సర్వీసులను తగ్గించినట్లు తెలిపింది. సవరించిన విమానాల షెడ్యూల్‌ను బుధవారం సాయంత్రం 5గంటలకల్లా సమర్పించాలని ఇండిగోను ఆదేశించింది. ప్రస్తుతం ఇండిగో ఎయిర్‌లైన్స్ 2వేల 2వందల సర్వీసులను నడుపుతోంది.

# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో భాగమే మా పౌరులను వేధించరని చైనా హామీ ఇవ్వాలి

**అరుణాచల్ ప్రదేశ్ :**అంశంపై భారత్ వైఖరిని విదేశాంగ మంత్రిత్వ శాఖ మరోసారి స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమే అని విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. భారత్? పౌరులను వేధించబోమని చైనా భరోసా కల్పించాలని అన్నారు. అరుణాచల్ ప్రదేశ్ మహిళను షాంఘై ఎయిర్ పోర్టులో అధికారులు ఇబ్బంది పెట్టిన ఘటన గురించి ప్రస్తావిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'మేం చాలా సార్లు చెప్పాం. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో భాగమే. భవిష్యత్తులో కూడా అలాగే ఉంటుంది. ఇందులో ఎటువంటి జోక్యం కోరుకోవడం లేదు. ఇటీవల షాంఘై విమానాశ్రయ జరిగిన ఘటనపై మేం పూర్తిగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. చైనా అధికారులు భారత పౌరులను ఎంపిక చేసి లక్ష్యంగా చేసుకోవడం, అన్యాయంగా నిర్బంధించడం, వేధించడం జరగకుండా హామీ ఇవ్వాలి. అంతర్జాతీయ విమాన ప్రయాణ నిబంధనలను చైనా గౌరవించాలి. చైనా వెళ్లే లేదా అక్కడ ప్రయాణించే భారత పౌరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి' అని జైస్వాల్ సూచించారు.నవంబర్ 21న మా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ అనే మహిళ లండన్ నుంచి జపాన్‌కు వెళ్లే విమానం ఎక్కారు. అయితే ట్రాన్సిట్ హాల్ట్ కోసం అది చైనాలోని షాంఘైలో దిగిన తన పాస్‌పోర్ట్‌ను అధికారులు తనిఖీ చేశారని చెప్పారు. అందులో తాను పుట్టిన రాష్ట్రం పేరు అరుణాచల్ ప్రదేశ్ ఉంటడం చూసిన ఇమిగ్రేషన్ అధికారులు ఈ పాస్‌పోర్ట్ చెల్లదని ప్రకటించారని



ఆమె ఆరోపించారు. వారు ఆ ఈశాన్య రాష్ట్రాన్ని చైనాలో భాగమని పట్టుబట్టారన్నారు. ఇమిగ్రేషన్ అధికారులు, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనవైపు చూసి నవ్వారని, చైనీస్ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోమని హేళన చేశారని ఆమె వాపోయారు. చెల్లుబాటు అయ్యే వీసా ఉన్నా కూడా తన పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారని, జపాన్ వెళ్లే విమానం ఎక్కనివ్వలేదని వెల్లడించారు. తనను ట్రాన్సిట్ ఏరియాకే పరిమితం చేశారని, మళ్లీ టికెట్లు బుక్ చేసుకోనివ్వలేదని, చివరకు ఆహారం కొనేందుకు కూడా అంగీకరించ లేదన్నారు. చివరికి బ్రిటన్‌లోని ఓ ఫ్రెండ్ ద్వారా షాంఘైలోని భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాతే తనకు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

**యూకేకు మద్దతు ఇస్తాం : రణ్‌ధీర్ జైస్వాల్**

నిషేధిత సంస్థ బబ్ర్ ఖల్సాతో సంబంధం ఉన్న ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాద నెట్‌వర్క్‌లపై ఆంక్షలు విధించాలన్న యూకే ప్రభుత్వ నిర్ణయాన్ని రణ్‌ధీర్ జైస్వార్ స్వాగతించారు. ఇది ఉగ్రవాదం, తీవ్రవాదంపై ప్రపంచ పోరాటాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. అక్రమ ఆర్థిక ప్రవహాలను, అంతర్జాతీయ నేర నెట్?వర్క్‌లను అరికట్టడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. ఇటువంటి వ్యక్తులు భారత్?, యూకేకు మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు ముప్పు కలిగిస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో యూకేతో కలిసి పని చేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు పాకిస్థా న్- అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో జరుగుతన్న ఘర్షలపై స్పందిం చారు. సరిహద్దు ఘర్షణల్లో అఫ్గాన్ పౌరులు మరణించినట్లు వచ్చిన నివేదికలను చూసామని అన్నారు. పాక్ దాడులను తీవ్రం గా ఖండించారు.సమగ్రత, సార్వభౌమత్వం, స్వతంత్రతకు భారత్ మద్దతును పునరుద్ఘాటించారు.

# ఆర్ఎస్ఎస్ ఎజెండాను ప్రభుత్వం అమలు చేస్తోంది

న్యూఢిల్లీ: రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఎజెండా అని, ఆ ఎజండానే ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై మంగళవారం నాడు లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతున్నారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థను సైతం ఆర్ఎస్ఎస్ తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని విద్యావ్యవస్థను మార్చేశారని, దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యతిరేకులను ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఈసీని వాడుకుంటున్నారని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు కావడం లేదని రాహుల్ ఆరోపించారు. ఈసీ నియామకంలో మోదీ, అమిత్‌షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్లకు మోదీ, అమిత్‌షా బహుమతులిస్తున్నారని, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపణలు గుప్పించారు. కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మక్



య్యాయని, తాను నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతున్నానని చెప్పారు.ఎన్నికల సంస్కరణలపై కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్, హరియాణాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు. అందులో మొదటి ప్రశ్న.. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది..? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా..? రెండో ప్రశ్న.. ఎస్ఐఆర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న వేళ ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..? మూడో ప్రశ్న.. ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి..? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా..? ఈ మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.పోలింగ్ తర్వాత 45 రోజులకు సీసీ ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధించిన ఆధారాలన్నీ ప్రజల ముందుకు తీసుకువచ్చినప్పటికీ వాటిపై ఈసీ తమకు సమాధానం ఇవ్వలేదని చెప్పారు.ఎన్నికల సీసీ ఫుటేజ్‌ను ధ్వంసం చేశారని, ఫేక్ ఓట్లపై ఈసీ క్లారిటీ ఇవ్వలేదని చెప్పారు. తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటికీ ఈసీ సమాధానం ఇవ్వలేదని అన్నారు.

# మా రక్తంలో కన్నడ ఉంది ఆ పాఠశాలలను మూసే ప్రసక్తే లేదు



**బెంగళూరు:** 'మా రక్తంలో కన్నడ ఉంది.. అదే మా శ్వాస అని ఎట్టి పరిస్థితుల్లోనూ కన్నడ పాఠశాలలను మూసే ప్రసక్తే లేదు' అని ప్రాథమిక విద్యాశాఖ మంత్రి మధుబంగారప్ప అన్నారు. పరిషత్ ప్రశ్నోత్తరాల వేళ చిదానందగౌడ ప్రశ్నకు సమాధానంగా ప్రస్తుత విద్యాసంవత్సరంలో 900 ప్రభుత్వ పాఠశాలలను కర్ణాటక పబ్లిక్ స్కూల్స్‌ను ఉన్నతీకరిస్తున్నామని, రానున్న రోజుల్లో అన్ని గ్రామపంచాయతీల్లోనూ కర్ణాటక పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభిస్తామన్నారు. కన్నడ పాఠశాలలను మూసేసే ప్రసక్తే లేదన్నారు. బడ్జెట్‌లో 500 పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తామని ప్రకటించామని, అందుకు అనుగుణంగానే 309 పాఠశాలలు ప్రగతి దశలో ఉన్నాయన్నారు.2.72 లక్షలమంది పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్నారన్నారు. ఉపాధ్యాయులు లేని కారణంగా గెస్ట్ రూపంలో నియమించుకున్నామన్నారు. ప్రతి పబ్లిక్‌స్కూల్‌లో 1200 మంది విద్యార్థులకు అవసరమైన సౌలభ్యాలు ఉండేలా నిర్మిస్తామన్నారు. సభ్యులు జగదేవ్ గుత్తేదార్, కేశవ్‌ప్రసాద్‌లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు బూట్లు, సాక్సుల కోసం రూ.111.88 కోట్లు విడుదల చేశామన్నారు. 44,525 పాఠశాలలకు గ్రాంట్లు విడుదల అయ్యాయన్నారు.

# టీవీకే అధినేత విజయ్ సభలో గన్ కలకలం



**తమిళనాడు:** తమిళ ఇండస్ట్రీలో స్టార్ హీరోలుగా ఒక వెలుగు వెలిగిన వాళ్లు తర్వాత రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి తమదైన మార్క్ చాటుకున్నారు. వారి బాటలోనే నడుస్తూ స్టార్ హీరో విజయ్ తమిళగ వెట్రి కళగం పార్టీ స్థాపించిన విషయం తెలిసిందే. ఇటీవల కరూర్‌లో తొక్కిసలాట జరిగిన తర్వాత, టీవీకే అధినేత విజయ్ (మంగళవారం) పుదుచ్చేరిలో తొలిసారిగా బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభా వేదిక వద్దకు ఓ వ్యక్తి తుపాకీతో రావడం గమనించిన పోలీసులు వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వ్యక్తి పేరు డేవిడ్ అని, తమిళనాడు శివగంగై జిల్లా నివాసి అని తెలుస్తోంది. డేవిడ్ టీవీకే పార్టీ పుదుచ్చేరి జిల్లా కార్యదర్శి ప్రభు పర్సనల్ సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. మెటల్ డిటెక్టర్ గేట్ వద్ద రొటీన్ చెకప్ చేస్తున్న సమయంలో పోలీసులు తుపాకిని కనుగొన్నారు. అతన్ని కస్టడీలోకి తీసుకుని దీని వెనుక ఏదైనా కుట్ర కోణం దాగి ఉందా అని విచారిస్తున్నారు.ఈ ఘటన తర్వాత పుదుచ్చేరి పోలీసు ఉన్నతాధికారులు అలర్ట్ అయ్యారు. విజయ్ నిర్వహించే సభా వేదిక వద్ద అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీనియర్ ఎస్పీ ఆర్.కలైవానన్ తెలిపారు. కాగా, పోలీసులు మొదట ఈ రోడ్ షోకి అనుమతి ఇవ్వలేదు. తర్వాత కఠిన షరతులతో అనుమతి లభించింది.

# 156 మిలియన్ల డాలర్ల అవినీ ఫైనాన్షియల్ కంపెనీ మాజీ మేనేజర్‌కు మరణశిక్ష అమలు

**బీజింగ్:** చైనాలో మాజీ బ్యాంక్ మేనేజర్‌కు మరణశిక్ష అమలు చేశారు. చైనా హురాంగ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లో జనరల్ మేనేజర్‌గా చేసిన బాయ్ తియాన్‌హుయికి ఇవాళ ఉదయం మరణశిక్ష అమలు చేశారు. మేనేజర్ పదవిలో ఉన్న సమయంలో తియన్‌హుయి సుమారు 156 మిలియన్ల డాలర్ల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చైనా అధ్యక్షుడు జీ పిన్‌పింగ్ చాన్నాళ్ల నుంచి అవినీతి



వ్యక్తులను శిక్షిస్తున్నారు. హురాంగ్ సంస్థకు చెందిన మాజీ చైర్మెన్ లాయి జియామిన్‌కు కూడా అవినీతి కేసులో మరణశిక్ష అమలు చేశారు. అతను సుమారు 253 మిలియన్ల డాలర్ల అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.హురాంగ్ కంపెనీకి చెందిన అనేక మంది ఎగ్జిక్యూటివ్స్ కూడా అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు. తియాంజిన్ నెంబర్ 2 పీపుల్స్ కోర్టు ఆదేశాల ప్రకారం బాయ్‌కి మరణశిక్ష అమలు చేశారు. సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిన తర్వాతనే ఇవాళ తీర్పును అమలు చేశారు. బాయ్ వ్యక్తిగత ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. మరణశిక్షను వ్యతిరేకిస్తూ దాఖలు చేసుకున్న అప్పీల్‌ను ఫిబ్రవరి 2024లో కొట్టిపారేశారు. 2014 నుంచి 2018 వరకు వివిధ హోదాల్లో బాయ్ పనిచేశారు.

# ఘోర అగ్నిప్రమాదం 20 మంది మృతి



**ఇండోనేషియా :** ఇండోనేషియా లో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. రాజధాని జకర్తా లోని ఏడంతస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు మరణించారు. అనేక మంది గాయపడ్డారు.స్థానిక మీడియా కథనాల ప్రకారం.. జపనీస్ డ్రోన్ సంస్థ టెర్రా డ్రోన్ కార్పొరేషన్ బిల్డింగ్‌లో మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తొలుత మొదటి అంతస్తులో మంటలు చెలరేగగా.. కాసేపటికే అవి భవనం మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకూ 20 మంది మరణించినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపుచేసినట్లు చెప్పారు. భవనంలోని పలువురు కార్మికులు పై అంతస్తుకు చేరుకొని నిచ్చెనల సాయంతో తప్పించుకున్నట్లు సదరు అధికారులు వివరించారు. ప్రమాదానికి సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..